క్లుప్తంగా

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



నూతన కార్యవర్గ సభ్యులు

భువనగిరిటౌన్ : భువనగిరి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఎన్నికల అధికారి జిట్టా భాస్కర్‌రెడ్డి సమక్షంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వల్లందాసు వెంకటయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షురాలు రేణుక, ఇతర కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

పరిహారం చెల్లించాలని ధర్నా


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

భువనగిరిటౌన్ : గంధమల్ల రిజర్వాయర్ కింద కాలువల కోసం భూములు కోల్పోయిన రాజపేట మండలంలోని బేగంపేట గ్రామ రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల కార్యదర్శి చిగుర్ల రాజలింగం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్కా వెంకటేశం, మూల పోచయ్య, మూల మల్లేశం, ఒగ్గు కరుణాకర్, రైతులు పగడాల శివశంకర్, బిచ్చాల ప్రభాకర్, ఓరుగంటి లచ్చులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలి

భూదాన్‌పోచంపల్లి : విద్యార్థులు సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదిగి తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలని విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. సోమవారం మండలంలోని దేశ్‌ముఖిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో స్టూడెంట్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులతో నిర్వహించిన కౌన్సిలింగ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఇటీవల క్వారీగుంతలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులకు నివాళులర్పించారు. సమావేశంలో విజ్ఞాన్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వద్దు.. చేతి సంచులే ముద్దు



పంపిణీ చేసిన చేతి సంచులతో స్థానికులు

ఆత్మకూరు(ఎం): ప్లాస్టిక్ కవర్లు వద్దు చేతి సంచులే ముద్దు అని కేహెచ్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సుంచు నాగరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సంతలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి సహకారంతో చేతి సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గడ్డం సతీష్, రాజు, నర్సింహ, మత్స్యగిరి, వినయ్ పాల్గొన్నారు.

బీఐఎస్‌పై అవగాహన ఉండాలి

మోత్కూరు : బ్యూరో ఇండియన్ స్టాండర్డ్ (బీఐఎస్)పై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య అన్నారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారులను కలిసి బీఐఎస్ బ్రోచర్లు అందజేశారు. ఆయన వెంట మానక్ మిత్ర సభ్యుడు జినుకల దశరథ తదితరులు ఉన్నారు.

నోముల సిద్దుగౌడ్‌కు జీవిత సాఫల్య పురస్కారం



అవార్డు అందుకుంటున్న నోముల సిద్దు

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సామాజిక సేవకుడు డాక్టర్ నోముల సిద్దూ గౌడ్‌కు జీవిత సాఫల్య పురస్కారం లభించింది. కెనడాకు చెందిన రాయల్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా అవార్డు అందజేసినట్లు ఆయన తెలిపారు.

జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

బీబీనగర్: బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 13న నిర్వహించనున్న జాబ్ మేళా ప్రచార పోస్టర్లను సోమవారం యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్ట నవీన్‌కుమార్, శ్రీధర్, పాండు, రవి తదితరులు పాల్గొన్నారు.

నిర్మించారు.. వదిలేశారు!

- మోత్కూరు మార్కెట్‌యార్డులో రూ.46లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
- ఐదేళ్లుగా నిరుపయోగంగానే..
- మార్కెట్ ఆదాయానికి గండి


నిరుపయోగంగా ఉన్న దుకాణాలు

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ స్థలంలో లక్షల రూపాయలను ఖర్చు చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు. కానీ, వాటిని ఎవరికీ కేటాయించకపోవడంతో అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. వ్యవసాయ మార్కెట్ పరిధిలో మోత్కూరుతో పాటు ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు, మోటకొండూర్ మండలాలు ఉన్నాయి. 2018లో మార్కెటింగ్ శాఖ నిధులు రూ.46 లక్షలతో మార్కెట్ స్థలంలో 10దుకాణలతో కాంప్లెక్స్ నిర్మించారు. దుకాణాలు నిర్మించి ఐదేళ్లవుతున్న ఇప్పటికీ అవి నిరుపయోగంగానే ఉన్నాయి. మార్కెట్‌కు అదనపు ఆదాయం సమకూరడంతో పాటు రైతులకు అవసరమైన అన్ని రకాల వస్తువులు ఒకేచోట అందుబాటులోకి తీసుకురావాలని నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లోని మడిగలను ఇప్పటికీ ఎవరికీ అద్దెకు ఇవ్వక పోవడంతో వ్యవసాయ మార్కెట్‌కు వచ్చే ఆదాయానికి గండిపడుతోందని పలువురు వాపోతున్నారు.

మడిగలకు మస్తు డిమాండ్..

మోత్కూరు మున్సిపల్ కేంద్రంగా ఏర్పడడంతో వ్యాపార రంగం విస్తరిస్తోంది. అయితే మోత్కూరు -భువనగిరి వెళ్లే రోడ్డు మార్గంలో ఉన్న మార్కెట్ యార్డు ప్రాంతంలో అద్దె గదుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో చాలా మంది ఈ మడిగలను అద్దెకు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ ప్రాంతంలో ఒక్కో మడిగకు నెలకు రూ.5వేలకు పైగా అద్దె వచ్చే అవకాశం ఉందని..మార్కెట్‌కు సంబంధించిన దుకాణాలకు అద్దెకు ఇస్తే మార్కెట్‌కు కూడా మంచి ఆదాయం వస్తుంద ని పలువురు అభిప్రాయపడుతున్నారు. కొన్ని ఏళ్లుగా మార్కెట్‌కు వచ్చే ఆదాయాన్ని కోల్పోతున్నా అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మార్కెట్ పాలకవర్గం, అధికారులు స్పందించి మార్కెట్ యార్డు పరిధిలోని మడిగలను అద్దెకు ఇచ్చి మార్కెట్‌కు ఆదాయం పెంచాలని పలువురు కోరుతున్నారు.

చిరువ్యాపారులకు అవకాశం కల్పించాలి


మార్కెట్ మడిగల కేటాయింపులో వీధి వ్యాపారులు, తోపుడు బండ్లు, ఇతర చిరు వ్యాపారులకు అవకాశం కల్పించాలి. దీంతో మెయిన్ రోడ్లపై ట్రాఫిక్ తగ్గి ప్రయాణికులకు ఇబ్బందులు తొలగిపోతాయి.

– పోచం సోమయ్య, మోత్కూరు

వినియోగంలోకి తేవాలి


మడిగలు నిర్మించి ఐదేళ్లుగా నిరుపయోగంగా ఉండడంతో మార్కెట్ ఆదాయాన్ని కోల్పోతుంది. మార్కెట్‌లో నిర్మించిన మడిగలను వినియోగంలోకి తీసుక రావాలి. మడిగలతో మార్కెట్‌కు అదనపు ఆదాయం చేకూరుతుంది. తక్షణమే మడిగిలను వేలం వేసి అద్దెకు ఇవ్వాలని కోరుతున్నారం

– చొల్లేటి నరేష్, మోత్కూరు

బహిరంగ వేలం నిర్వహిస్తాం


షాపింగ్ కాంప్లెక్స్‌తో అద్దెకు ఇస్తే మార్కెట్‌కు ఆదాయం వస్తుంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. గతంలో వేలం పాట కోసం ముహూర్తం నిర్ణయించినప్పటికీ అనివార్య కారణాల వల్ల వేలం పాట నిర్వహించలేక వాయిదా వేశాం. త్వరలో బహిరంగ వేలం పాట నిర్వహించి మడిగలు అద్దెకు ఇస్తాం.

– నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్‌పర్సన్, మోత్కూరు

రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్ర


తుర్కలశాపురంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

గుండాల : భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ దుర్మార్గపు పాలన కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, శ్రీనివాస్, నారాయణ, ఇమ్మడి దశరథ గుప్తా, రాజరత్నం, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కొర్న నరేష్, మల్లయ్య, కొండయ్య, యాదగిరి, చిందం ప్రకాష్, ఉప్పలయ్య, ద్యాప కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని బండకొత్తపల్లిలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పద్మావతి, డెప్యూటీ తహసీల్దార్ నీలిమ, మండల వైద్యాధికారి హైమావతి, ఏఈలు పరమేశ్వర్, ఆనంద్, నర్సింహ్మ, డాక్టర్ యాకూబ్, ఏపీఎం అంజయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో ఎమ్మెల్యే భోజనం


జానకీపురంలో అంబటి రామచంద్రు ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : మండలంలోని జానకీపురం గ్రామంలో సన్నబియ్యం లబ్ధిదారుడు అంబటి రామచంద్రు ప్రమీలా ఇంట్లో సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ భోజనం చేశారు. ఆ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కడుపు నింపేందుకే సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరజన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు జోజి, తహసీల్దార్ శేషగిరి రావు, ఎంపీడీఓ శంకరయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, కోట విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి


భువనగిరిటౌన్: వైద్యశిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

భువనగిరిటౌన్ : ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలం చీమల కొండూరు పరిధిలోని వృద్ధాశ్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ముందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కమిటీ వైస్ చైర్మన్ దిడ్డి.బాలాజీ, జిల్లా కమిటీ డైరెక్టర్ జంపాల అంజయ్య, రెడ్ క్రాస్ జిల్లా కో ఆర్డినేటర్ ఉపేందర్ రావు పాల్గొన్నారు.

అనాజిపురంలో వైద్య శిబిరం

భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శంకర్ గాదపాక, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ గంధం నాగరాజు, డాక్టర్ బొల్లెపల్లి కుమార్, ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె రామకృష్ణ, మెడికల్ ఆఫీసర్, డాక్టర్ బి హరీష్, డాక్టర్ విజయ, కస్తూరి, సబిత, ప్రపులాదేవి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా సమాఖ్య సభ్యులకు పారా లీగల్ వలంటీర్ కానుగంటి శ్రీశైలం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ పక్కీరయ్య, సిబ్బంది నల్ల చంద్రస్వామి, సమాఖ్య సభ్యులు యాస మానస, కోరె పావని, ములుగూరి శిరీష, మహేశ్వరి, మంజుల, పారిజాత పాల్గొన్నారు.

కనులపండువగా శ్రీరాముడి పట్టాభిషేకం


సంస్థాన్ నారాయణపురం : రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలో సోమవారం శ్రీరాముడి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య శ్రీరాముడి పట్టాభిషేక తంతును నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళపల్లి రాజారమేశ్ 500 గ్రాములు వెండి గాయత్రిమాలను ఆలయానికి బహూకరించారు. పూజా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తడక వెంకటేశం, అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, మాజీ కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, భారత వాసుదేవ్, దేవాలయ కమిటీ అధ్యక్షుడు వెంకటేశం, భోగ విజయ్‌కుమార్, సీత కృష్ణ, దోర్నాల శ్రీనాథ్, ముసునూరి యాదగిరి, దోర్నాల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల రథోత్సవం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో సోమవారం సీతారాముల రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మధ్య స్వామివార్ల విగ్రహాలను ఊరేగింపు చేశారు.

ముగిసిన నవమి ఉత్సవాలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకలు సోమవారం నిర్వహించిన చక్రతీర్థం వేడుకలతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, ధర్మకర్తలు గుర్రం వెంకటేశం, కాంశెట్టి చంద్రశేఖర్, తూర్పాటి నర్సింహ, వర్కాల వెన్నెల, పురోహితులు పెద్ది సుధాకర్‌శర్మ, పెద్ది కిషోర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు బారికేడ్ల ఏర్పాటు

భూదాన్‌పోచంపల్లి : ప్రమాదాల నివారణకు బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్ అన్నారు. పట్టణ కేంద్ర పరిధిలోని మార్కండేయనగర్ మెయిన్‌రోడ్డుపై టీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బారికేడ్లను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, మాజీ కోఆప్షన్‌సభ్యుడు జల్ది నర్సింహ, మెరుగు శశికళ, చేనేతకార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, డైరెక్టర్లు గుండు రాజేశ్వరీ, గుర్రం హేమలత, నాయకులు కూరపాటి బాబు, జోగు శ్రీనివాస్, వెంకటేశ్, పెండెం పాండు, గుండు నవీన్, రుద్ర చందు, టీఆర్ యువసేన అధ్యక్షుడు వలందాస్ ప్రవీన్, భోగ నర్సింహ, మైల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి షెడ్ ప్రారంభం


విశ్రాంతి షెడ్ ప్రారంభిస్తున్న మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్మశానవాటికలో కోట వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కోట మల్లారెడ్డి రూ.1.30 లక్షల వ్యయంతో నిర్మించిన విశ్రాంతి షెడ్‌ను సోమవారం మాజీ జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాక నర్సింహాయాదవ్, సీపీఎం మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, కోట సత్తిరెడ్డి, సామల నర్సిరెడ్డి, ఎడమ యాదిరెడ్డి తదితరులు ఉన్నారు.

నీటి విడుదల నిలిపివేయాలి

రామన్నపేట : ఆసి ఫ్ నహర్ కాలువకు నీటి విడుదల నిలిపి వేయాలని మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు సోమవారం నీటిపారుదల శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. వరికోతల సమయంలో నీటిని విడుదల చేయడంతో కాలువ నుంచి నీరు జాలువారి పొలాలు ఆరక వరికోత మిషన్లు, ట్రాక్టర్లు దిగబడి ఇబ్బంది కలుగుతుందని వినతి పేర్కొన్నారు. వరికోతలు పూర్తయ్యే వరకు కాలువకు నీటిని విడుదల చేయొద్దని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ పిట్ట కృష్ణా రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయ్యాడపు నర్సిరెడ్డి, వేముల సైదులు, భాషకర్ల నరేందర్‌రెడ్డి, ఎ.కృష్ణయ్య, నరేష్, చిల్ల నరేష్, మల్లేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

బీబీనగర్: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద గ్రామ పంచాయతీకి నిధులు జమ చేయని ఎమ్ఎస్ఎన్ రసాయన పరిశ్రమపై సంబంధింత అధికారులు చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి జకీర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిట్టల అశోక్, చెంగల వెంకటకిషన్‌రావు, ఈశ్వర్‌గౌడ్, కుతుబుద్దీన్, అశోక్‌చారి, శ్రీకాంత్ పలువురు నాయుకలు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


గుండాల : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య


అడ్డగూడూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

గుండాల : కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండలంలోని గుండాల, పెద్దపడిశాల, వస్తాకొండూర్, బండకొత్తపల్లి, వెల్మజాల, మరిపడిగ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెత్త, తాలు పేరుతో తరుగు తీస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. మిల్లర్లు కోతలు విధిస్తే బ్లాక్ లిస్టులో పెడతామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు ద్యాప కృష్ణారెడ్డి, హరితాదేవి, సంగి వేణుగోపాల్, ఇమ్మడి దశరథ గుప్తా, దార సైదులు, నాయకులు చిందం ప్రకాష్, ఎ.కొమురయ్య, ఉప్పలయ్య, ఐలయ్య, రాజరత్నం, రవికుమార్, సీఈవో నాగయ్య, ఆవుల వెంకన్న పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

అడ్డగూడూరు : రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల పరిధిలోని జానకీపురం, చిర్రగూడూరు గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరుగు పేరుతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవన్నారు. అనంతరం మండలంలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన సుడిదా లక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.19 వేలు చెక్కును అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, తహసీల్దార్ శేషగిరిరావు. ఎంపీడీఓ శంకరయ్య, ఏఓ పాండురంగచారి, పీఏసీఎస్ సీఈఓ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు విద్యాసాగర్, ననుబోతు సమ్మయ్య, పాశం సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, చిరంజీవి, సోమ్మన్న, సమ్మయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పొడిచేడు, అనాజిపురం గ్రామాల్లో రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంఘం అధ్యక్షుడు పేలపూడి వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు జిట్టా లక్ష్మయ్య, తాళ్లపల్లి స్వామి, బండ పద్మ, సంఘం కార్యదర్శి కె.వరలక్ష్మి, పి.నరహరి, ఎస్.కె.యాకూబ్, ఎస్.సందీప్, పేలపూడి సత్యనారాయణ చౌదరి, పేలపూడి మధు, ధీటి సందీప్, యాదగిరి, మల్లేషం, జిట్ట పున్నమ్మ, ఏపీఎం కె.వెంకటేశ్వర్లు, అంబటి వేణు, ఏఓ వడ్డేమాను కీర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని రహీంఖాన్‌పేట, కప్రాయపల్లిలో ఎఫ్ఎస్‌సీఎస్ మోత్కూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండ పద్మ, డైరెక్టర్ తాల్లపెల్లి స్వామి, సీఈఓ కొణతం వరలక్ష్మి, సిబ్బంది పెండెం నరహరి, మాజీ సర్పంచ్ పర్వతాలు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి


యాదగిరిగుట్ట : బీజేపీ జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్

యాదగిరిగుట్ట: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ పిలుపునిచ్చారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని పలు వార్డుల్లో సోమవారం ఆ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు ఆకుల చంద్రమౌళి, జిల్లా భానుచందర్, ఉపాధ్యక్షుడు బందారపు మల్లేష్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు గుంటిపల్లి సత్యం, బుచ్చిబాబు, నరేష్, నల్ల వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలకేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య , మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి, నాయకులు వనం అంజయ్య, తాటిపాముల శివక్రిష్ణ, కట్ట యాదయ్య, మామిడి పద్మారెడ్డి, మద్దెపురి ఐలయ్య, దంతూరి సత్తయ్య, గోపగోని ధర్మరాజు, శివకుమార్, యాదగిరి, వెంకట్, నరేష్, శ్రీను, మధు, రమేష్, లింగస్వామి పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాల్టి పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో 11వ బూత్ పరిధిలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్ చేకూరి మల్లేష్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు కందుకూరి ప్రకాష్, బీజేపీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, కె.నాగార్జున్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, దొంతి నర్సింహారెడ్డి, ఎడ్ల రాము, తిరుమలేష్ పాల్గొన్నారు.

రాజాపేట : బీజేపీ బలోపేతానికి ప్రతీఒక్కరూ కృషిచేయాలని ఆపార్టీ మండల అధ్యక్షుడు మేకల రమేష్ అన్నారు. సోమవారం మండంలోని పలు గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కాయితి బాల్‌రెడ్డి, సాధనబోయిన శంకర్, దాచపల్లి శ్రీనివాస్, కుమ్మరి లక్ష్మణ్, మెండు భగవాన్‌రెడ్డి, వినోద్, కోయ మధు, సిద్దులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

భువనగిరిటౌన్ : భీమ్ యాత్రను జయప్రదం చేసి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులో భీమ్ యాత్రకు సంబంధిచిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ నాయకులు బర్రె సుదర్శన్, దొనకొండ రాములు, సిరిపంగ శివలింగం, ఇటికల దేవేందర్ మాదిగ, బొంతల నర్సింగ్ రావు,నిలిగొండ సంపత్,నిలిగొండ శివ, దొనకొండ నర్సిహ్మ, దాసరి మధు, దాసరి నరసింహ, దాసరి లక్ష్మయ్య, దాసరి స్వామి, చిలువేరు రమేష్, కుర్రం పోచలు, దాసరి జైపాల్, బర్రె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలి

వలిగొండ : డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 14నుంచి 20వరకు చేపట్టనున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కవిడే సురేష్ అన్నారు. సోమవారం సైకిల్ యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఎస్సై యుగంధర్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధ్యానబోయిన యాదగిరి, అనగంటి గణేష్, మైసోల్ల నరేందర్, నల్లగంటి సాయి, అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

అడ్డగూడూరు : మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను సోమవారం ఎంపీడీఓ శంకరయ్య పరిశీలించారు. ఆయనవెంట కార్యదర్శి చంద్రశేఖర్ ఉన్నారు.

కుక్కల బెడదను నివారించాలి

భువనగిరిటౌన్ : గ్రామాల్లో కుక్కల బెడదను నివారించాలని కోరుతూ జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నరసింహ జీఎంపీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జీఎంపీఎస్ మండల కార్యదర్శి పాక జహంగీర్ యాదవ్, బాల్ నరసింహ, రాజలింగం, బాలేశ్వర్, అశోక్ పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి

బొమ్మలరామారం : పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ర్యాకల శ్రీశైలం ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొండమడుగు బాలయ్య, మల్యాల స్వామి, యాదగిరి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 15న హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మన ఆలోచన సాధన సమితీ ఆవిర్భావ వేడుకలకు సంబంధించి వాల్ పోస్టర్‌ను సోమవారం పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమనగోని శంకర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తాడూరి శిరీషపరమేష్, గోద మల్లికార్జున్, వడ్డేపల్లి దశరథసాగర్, దుడుకు గోవర్ధన్, గట్టు మొగులయ్య పాల్గొన్నారు.

గోశాల అక్రమాలపై విచారణ చేయాలి

రాజాపేట: మండలంలోని చల్లూరు గోశాలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని బజరంగ్ దళ్, వీహెచ్‌పీ నాయకులు మార్క శ్రవణ్, దుశెట్టి పవన్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. సోమవారం చల్లూరు గోశాల నిర్వాహకులు రైతులకు గోవులకు బదులుగా దున్నపోతులు పంపిణీ చేసున్న విషయాన్ని తెలుసు కుని గోశాలను సందర్శించారు. కార్యక్రమంలో బజరంగ్ దళ్ నాయకులు మాటూరు వివేక్, నీల చందు, బాబు, పులి మహేష్, గవ్వల సాయి, వినోద్ పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు

వలిగొండ : మండలంలోని సంగెం గ్రామ పరిధిలో భీమ లింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారిలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను సోమవారం గ్రామానికి చెందిన సురకంటి మరళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు. కార్యక్రమం లో జక్కల వెంకటేష్, వెంకటరెడ్డి , మధు, మల్లేష్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

రామన్నపేట : రామన్నపేట లయన్స్‌క్లబ్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయ గాలయ్య, ప్రధానకార్యదర్శిగా పనకంటి భాస్కర్‌రావు, కోశాధికారిగా ఎండీ ఉస్మాన్ ఎన్నికయ్యారు. నూల సిద్దప్ప ఎన్నికల అధికా రిగా వ్యవహరించారు. కార్యక్రమంలో యాపాల క్రిష్టారెడ్డి, నర్సింహారెడ్డి, కళ్లెం అనంత రెడ్డి, బొడ్డు వెంకటేశం, అనువర్థాదేవి పాల్గొన్నారు.

రజక సంఘం కమిటీ..

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో రజక వృత్తిదారుల సంఘం సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూసంపల్లి యాకయ్య, ఉపాధ్యక్షుడిగా బొడ్డుపల్లి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి యాకయ్య, సహాయ కార్యదర్శిగా కూసంపల్లి సోమనర్సయ్య, కోశాధికారిగా కూసంపల్లి కృష్ణ, కన్వీనర్‌గా బొడ్డుపల్లి సతీష్, కూసంపల్లి ఉప్పి, సలహాదారులుగా బొడ్డుపల్లి మైసయ్య, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా బొడ్డుపల్లి రాములమ్మ, బొడ్డుపల్లి అంజమ్మ, బొడ్డుపల్లి సుభద్ర, కూసంపల్లి లక్ష్మి, బుగ్గమ్మలను ఎన్నుకున్నారు.

పెద్దమ్మ దేవాలయంలో చోరీ

చౌటుప్పల్ రూరల్: మండలంలోని కుంట్లగూడెం గ్రామంలోని పెద్దమ్మ దేవాలయంలో సోమవారం చోరీ జరిగింది. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. దేవాలయంలో విగ్రహాలకు ఉన్న బంగారు అభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. దేవాలయం కమిటీ అధ్యక్షుడు అన్యాలపు నరేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని సీఐ మన్మథకుమార్ తెలిపారు.